Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
epaper.telanganaveena.com సంపుటి :2 సంచిక: 62 హైదరాబాద్ 24 ఆదివారం నవంబర్ 2024 పేజీలు: 8 రూ.3/-




### మోడీ నాయకత్వానికి
## అండగా మహారాష్ట్ర
### ఎన్నికల ఫలితాలపై కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్23(తెలంగాణ వీణ):**

ఏ ఎన్నిక జరిగినా బీజేపీదే విజయమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ నాయకత్వానికి అండగా నిలిచినందుకు మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహావికాస్ అఘాడీ కూటమి విద్వేషాలు ప్రచారం చేశారని విమర్శించారు. ఎంవీఏ కూటమిని ప్రజలు నమ్మలేదన్నారు కిషన్ రెడ్డి. మహారాష్ట్ర ప్రజలు వారసత్వం చూడలేదన్నారు మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికి ఓట్లు, సీట్లు భారీగా పెరిగాయన్నారు కిషన్ రెడ్డి. శరద్ పవార్ శకం ముగిసిందన్నారు. కాంగ్రెస్ కులం,మతం పేరుతో ప్రచారం చేసిందని.. మహారాష్ట్ర,



వివరాలు 2లో

### నా ప్రజలను
## ఇబ్బంది పెట్టను..
### అది ఫార్మాసిటీ కాదు ఇండస్ట్రియల్ పార్క్
### వామపక్ష నేతలతో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ
### మ్యూనిస్టు పార్టీల నేతలతో సచివాలయంలో భేటీ

**హైదరాబాద్,నవంబర్23(తెలంగాణ వీణ):**

లెగచర్ల ఘటన నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీల నేతలు సీఎం రేవంత్ రెడ్డితో సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లగచర్లలో తాము పర్యటించి పరిశీలించిన విషయాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. అక్కడ రెండు పంటలు పండే భూములు ఉన్నాయని సీఎంకు చెప్పారు. రైతులను ఇబ్బంది పెట్టవద్దని అన్నారు.



వివరాలు 2లో

### తెలంగాణ ప్రజలు
## కాంగ్రెస్‌ను నమ్మలేదు
### మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై హరీశ్ రావు

**హైదరాబాద్,నవంబర్23(తెలంగాణ వీణ):**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై ఎక్స్ వేదికగా హరీశ్ రావు తొలిసారి స్పందించారు. తెలంగాణ ప్రజలు ముంబయి, షోలాపూర్, పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తున్నారని, కాంగ్రెస్ మోసాలు విరివిగా మహారాష్ట్రలో ప్రచారం అయ్యాయని హరీశ్ రావు అన్నారు. ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులు కాంగ్రెస్ అబద్ధపు హామీలపై అక్కడ ప్రచారం చేశారని చెప్పారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిని చవిచూసిందని హరీశ్ రావు చెప్పుకొచ్చారు.

వివరాలు 2లో





### రెండు రాష్ట్రల్లోనూ
## అధికారం యధాతథం
### మహారాష్ట్రలో మహాయతి కూటమిదే అధికారం
### జార్ఖండ్‌లో మళ్లీ సత్తా చాటిని హేమంత్ సోరెన్
### జార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు

**న్యూఢిల్లీ,నవంబర్23(తెలంగాణ వీణ):**

మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. అటు ఝార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం కూటమి జోరు ప్రదర్శించింది. ఈ క్రమంలో ఈ రెండు పార్టీలు మరోమారు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమైంది. మహారాష్ట్రలోని నాగ్‌పుర్ సౌత్ వెస్ట్‌లో భాజపా అభ్యర్థి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆధిక్యంలో ఉన్నారు. బారామతిలో ఎన్సీపీ అభ్యర్థి అజిత్ పవార్ ముందంజలో కొనసాగుతున్నారు. వర్లీలో శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రే ఆధిక్యంలో ఉన్నారు. కోప్రిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ముందంజలో కొనసాగుతున్నారు.

వివరాలు 2లో

### వయనాడ్‌లో భారీ విజయం సాధించిన
# ప్రియాంక
### తొలిసారి లోక్‌సభలో అడుగుపెడుతున్న చెల్లి
### అన్న రాహుల్ మెజార్టీని దాటేసి రికార్డ్ మెజార్టీ
### రికార్డె మెజార్టీపై సీఎం రేవంత్ హర్షం



**వయనాడ్,నవంబర్23 తెలుగు వెలుగు :**

కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తొలి అడుగులోనే విజయఢంకా మోగించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ స్థానంలో తన సమీప అభ్యర్థిపై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో అన్నా చెల్లెల్లిద్దరూ లోక్‌సభ సభ్యులయ్యారు. తల్లి సోనియా ఇప్పటికే రాజ్యసభలో ఉన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ విజయం సాధించడంతో ఆ తర్వాత ఈ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్య మైంది. అనంతరం ప్రియాంక రంగంలోకి దిగారు. ఝార్ఖండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగింది. వయనాడ్ ఉప ఎన్నికల్లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో ప్రభంజనం సృష్టించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ పేరిట నమోదైన మెజారిటీ రికార్డును ప్రియాంక బద్ధలు కొట్టారు. శనివారం మధ్యాహ్నం వయనాడ్‌లో ప్రియాంక గాంధీ మెజారిటీ 3 లక్షల 77 వేల 517 ఓట్లు దాటింది.

వివరాలు 2లో

### మహారాష్ట్రలో
## మహాయతి జోరు
### తదుపరి సిఎం ఫడ్నవీస్ అంటూ ప్రచారం
### నేడు ముంబైకి కేంద్ర పరిశీలకులు

**ముంబయి,నవంబర్23(తెలంగాణ వీణ):**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో హాయుతి జోరు చూపిస్తోంది. 288 అసెంబ్లీ స్థానాల్లో 200కు పైగా సీట్లలో భాజపా కూటమి ఆధిక్యంలో ఉంది. ఈ తరుణంలో మహారాష్ట్ర తదుపరి సీఎంపై చర్చ మొదలైంది.

వివరాలు 2లో



### మహాయుతి కూటమి'కి
## నరేంద్ర మోదీ అభినందనలు

**న్యూఢిల్లీ,నవంబర్23(తెలంగాణ వీణ):**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన 'మహాయుతి కూటమి'కి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఇది అభివృద్ధికి, సుపరిపాలనకు ప్రజలు అందించిన విజయమని అభివర్ణించారు. ఐక్యంగా మరిన్న విజయతీరాలను సాధించాలని అభిలషించారు. 'ఇది అభివృద్ధి విజయం.



వివరాలు 2లో

### అత్యంత ధనవంతుడిగా
## ఎలాన్ మస్క్
### 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో రికార్డు

**న్యూఢిల్లీ,నవంబర్23(తెలంగాణ వీణ):**

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద పెరిగింది. 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో అత్యంత ధనవంతుడిగా రికార్డులకెక్కారు. టెస్లా షేర్లు పెరుగుదల నేపథ్యంలో ఆయన ఆదాయం మరింత పెరిగింది. ఫోర్బ్స్ ప్రకారం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆయన విజయంతో మస్క్ షేర్లు పుంజుకున్నాయి. యూఎస్ ఎన్నికల తర్వాత టె

వివరాలు 2లో



## మెజార్టీ వర్గానికే సిఎం దక్కాలని లేదు
### భారీ ఆధిక్యంలో మహాయతి కూటమి
### సిఎం ఏక్‌నాథ్ షిండే సంచలన వ్యాఖ్యలు
### అజిత్ పవార్ పేరుతోనూ పోస్టర్లు

**ముంబయి,నవంబర్23(తెలంగాణ వీణ):**

మహారాష్ట్రలో బీజేపీ, శివసేన, ఎన్సీపీ కూటమి మహాయుతి కూటమి విజయ సంబరాల్లో ఉండగానే.. మహారాష్ట్ర సిట్టింగ్ సీఎం ఏక్ నాథ్ షిండే చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. మహాయుతి కూటమి నుంచి ముఖ్యమంత్రి ఎవరు అనే విషయంపై అప్పుడే చర్చలు మొదలయ్యాయి.



వివరాలు 2లో

## రూ.18.27కోట్ల దీపావళి బోనస్
### సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్
### ఈ నెల 27న ఖాతాల్లో జమ
### సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడి

**హైదరాబాద్,నవంబర్23(తెలంగాణ వీణ):**

సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ రూ.18.27కోట్లు ఈ నెల 27న ఖాతాల్లో జమ చేస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడించారు.



వివరాలు 2లో

Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## మూడవ ప్రపంచ యుద్ధం మొదలైందా!

ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా రెడ్ లైన్‌ని అమెరికా దాటింది. రష్యా భూభాగంలోకి దీర్ఘ శ్రేణి క్షిపణి ప్రయోగించేలా ఉక్రెయిన్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి.. పంచాయితీని పరాకాష్టకు చేర్చింది. ఉక్రెయిన్ ఇప్పటికే ఈ తరహా క్షిపణులను రష్యా భూభాగంలోకి ప్రయోగిస్తోంది. దీనికి రష్యా స్పందన ఎలా ఉండబోతోందనేదే ఇప్పుడు ప్రశ్న. తాజా పరణామాలతో సంక్షోభం మరింత ముదిరి యావత్ ప్రపంచాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. అమెరికా.. దాని పశ్చిమ మిత్రులు తాను గీసిన గీత దాటితే అణ్వస్త్ర ప్రయోగానికి కూడా వెనకాడనని రష్యా అధినేత పుతిన్ హెచ్చరిస్తూ వస్తున్నారు. అయితే, పశ్చిమ దేశాలు ఈ హెచ్చరికలను పెడచెవిన పెడుతూ వచ్చాయి. శాంతి స్థాపనకు చిత్తశుద్ధితో ప్రయత్నించక పోగా ...ఉక్రెయిన్ కు విచ్చలవిడిగా మిలటరీ సాయం అందిస్తూ ఉక్రెయిన్ ప్రజలను మరింతగా నిప్పుల కొలిమిలోకి తోస్తున్నాయి. బైడెన్ సర్కారు తాజా నిర్ణయానికి స్పందనగా పుతిన్ అణ్వస్త్ర ప్రయోగానికి మార్గం సుగమం చేసేలా ఓ దస్త్రంపై సంతకం చేశారు. అణ్వాయుధాలు కలిగిన దేశం సాయంతో ఏ దేశమైనా తమపై దాడి చేస్తే.. దాన్ని సంయుక్త దాడిగానే పరిగణిస్తామని అందులో పేర్కొన్నారు. అదే సమయంలో కీవ్ దళాలు రష్యా ప్రధాన భూభాగంపై క్షిపణులతో దాడులు చేశాయి. దీనికి ప్రతీకారంగా మాస్కో దాడి చేయవచ్చనే భయంతో కీవ్‌లోని అమెరికా దౌత్య కార్యాలయాన్ని ఖాళీ చేసింది. ఈనేపథ్యంలోనే రష్యా గురువారం ఉక్రెయిన్‌పై సరికొత్త క్షిపణితో దాడి చేసింది. ఈ కొత్త బాలిస్టిక్ క్షిపణిని ఒరేష్నిక్ అని పిలుస్తున్నారు. ఇది హైపర్‌సోనిక్ మీడియం-రేంజ్ బాలిస్టిక్ మిసైల్. ధ్వని వేగం కంటే 10 రెట్లు ఎక్కువ వేగంతో ఇది ప్రయాణిస్తుంది..దీనిని అడ్డుకోవటం దాదాపు అసాధ్యం. దీని రేంజ్ 5,000 కి.మీ. ఇది యూరప్ తో పాటు అమెరికా పశ్చిమ తీరాన్ని తాకగలదు. యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్ తమ క్షిపణులతో రష్యా ప్రధాన భూభాగంపై దాడి చేయడానికి ఉక్రెయిన్‌ను అనుమతించటం ద్వారా ఈ యుద్ధం ప్రపంచ సంక్షోభానికి దారితీస్తోందన్నారు పుతిన్. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా పొరుగునున్న యూరప్ దేశాలు అప్రమత్తమయ్యాయి. చిన్న పిల్లల ఆహార పదార్థాలు, ఔషధాలు, తాగునీటిని నిల్వ చేసుకోవాలని కొన్ని నాటో దేశాలు తమ ప్రజలకు సూచించాయి. అయితే, అమెరికా కొత్త అధ్యక్షుడు కొలువుదీరటానికి కేవలం కొన్ని వారాల ముందు బైడెన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అనుమానాలకు తావిస్తోంది. ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత ఉక్రెయిన్ పట్ల అమెరికా ప్రాధాన్యత తగ్గుతుంది. ఈలోగా, యుద్ధ తీవ్రతను మరింత పెంచి రష్యాపై ఒత్తిడి తేవాలనేది బైడెన్ ప్రభుత్వం ప్లాన్ లా అనిపిస్తోంది. అయితే ప్రస్తుత పరిణామాలు యుద్ధాన్ని ఎటువైపు తీసుకువెళతాయో ఎవరూ చెప్పలేరు. కొందరైతే, ఇప్పటికే మూడవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైందని అంటున్నారు. ప్రపంచం వాస్తవానికి మూడవ ప్రపంచ యుద్ధంలోకి అడుగుపెట్టిందని ఉక్రెయిన్ మిలటరీ మాజీ చీఫ్, బ్రిటన్ రాయబారి వలేరీ జులుజ్నీ ప్రకటించారు. రష్యా ఉత్తర కొరియా దళాలను, ఇరాన్ ఆయుధాల వినియోగాన్ని జులుజ్ని ప్రత్యేకంగా ప్రస్తావించారాయన. ఉక్రెయిన్ యుద్ధం దాని ప్రాంతీయ సరిహద్దులను దాటిందని చెప్పారు. ఇక తన భద్రతకు నాటో నుంచి ముప్పు ఏర్పడినపుడు రష్యా అణ్వాయుధాను ఆశ్రయించటం అనివార్యం అవుతుంది. అమెరికా, పశ్చిమ దేశాలు పుతిన్ ను ఆ దిశగా నడిపిస్తున్నాయి. ఇప్పటికే రష్యా అణుదాడులకు సంసిద్ధమవుతోంది. అయితే ఇప్పటికిప్పుడు పుతిన్ అణు మీట నొక్కుతాడని అనుకోలేము. రాబోవు రోజులలో ఉక్రెయిన్ దాడుల తీవ్రత, జరిగే నష్టంపై రష్యా స్పందన ఆధారపడి ఉంటుంది. ఏదేమైనా... ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌కు తీవ్ర నష్టం మాత్రం తప్పదు. అమెరికాతో శతృత్వం ప్రమాదకరం... కానీ అమెరికాతో స్నేహం ప్రాణాంతకం.. అని అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిస్సింజర్ అన్న మాటలు ఈ సందర్భంగా గుర్తుకువస్తున్నాయి!!

# రెండు రాష్ట్రాల్లోనూ అధికారం యధాతథం

మొదటి పేజీ తరువాయి

ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల సరళి ప్రకారం.. మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను దక్కించుకుని భారీ మెజార్టీ దిశగా సాగుతోంది. ప్రస్తుతం ఈ కూటమి 153 స్థానాల్లో గెలిచి, మరో 75 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 30 స్థానాల్లో విజయం సాధించి, 24 స్థానాల్లో ముందంజలో ఉంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ స్థానాలుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యేలు అవసరం. ఝార్ఖండ్‌లో జేఎంఎం కూటమి 32 స్థానాల్లో విజయం సాధించి మరో 24 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు భాజపా నేతృత్వంలోని కూటమి 16 స్థానాల్లో గెలిచి, 8 స్థానాల్లో ముందంజలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా.. మ్యాజిక్ ఫిగర్ 41.బర్‌హైత్‌లో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. గండేలో ఆయన భార్య కల్పనా సోరెన్ ముందంజలో ఉన్నారు. జార్ఖండ్ ఎన్నికల తుది ఫలితాలు రాత్రికి తర్వాత వెల్లడి కానున్నాయి. అయితే ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో భారత కూటమి మెజారిటీ సాధిస్తుందని తెలుస్తోంది. ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తాజా సమాచారం ప్రకారం జార్ఖండ్‌లో ఇండియా అలయన్స్ 50 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఎన్డీయే 29 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన 2 స్థానాల్లో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే ఈసారి కూడా జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు జరుగుతోంది. తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించి, కొంత సమయం తర్వాత ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. మొదటి పోకడలు ఇప్పుడే ఉద్భవించడం ప్రారంభించాయి. క్రమంగా ఫలితాలపై స్పష్టత వస్తుంది. జార్ఖండ్‌లో 13 నుంచి 27 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈసారి ఇద్దరు ముఖ్యమంత్రులు, మాజీ ఉపముఖ్యమంత్రులు ఎన్నికల పోరులో ఉన్నారు. ఒకవైపు భారత కూటమి, మరోవైపు ఎన్డీయే ఉంది. జార్ఖండ్‌లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి బ్రేక్‌పడింది. హేమంత్ సోరెన్ ట్రెండ్స్‌లో పునరాగమనం చేస్తున్నాడు. నిజానికి 24 ఏళ్ల జార్ఖండ్ చరిత్రలో ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఈసారి మాత్రం ఆ ట్రెండ్ మారే విధంగా అనిపిస్తోంది. కాగా ఎన్డీయే తరపున బీజేపీ 81 స్థానాలకు గాను 68 స్థానాల్లో, ఏజేఎస్‌యూ 10 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాయి. జేడీయూకు రెండు సీట్లు, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్‌జేపీ-రామ్‌విలాస్‌కు ఒక సీటు ఇచ్చారు. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి 79 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ಂఏ÷ూజ 53 మంది అభ్యర్థులను ప్రకటించింది.

## మోడీ నాయకత్వానికి అండగా మహారాష్ట్ర

మొదటి పేజీ తరువాయి

జార్కండ్ లో కలిపి కాంగ్రెస్ కు 30 సీట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు.ಂఒ÷ూక్ష ఖీఇంఅ । మహారాష్ట్రలో సీఎం ఈవీఎం కుట్ర అంటూ కాంగ్రెస్ కూటమి నేతలు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు కిషన్ రెడ్డి. సంజయ్ రౌత్ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. ఓడిపోయినప్పుడు ఈవీఎంలపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. కర్ణాటక, జార్ఖండ్, తెలంగాణలో గెలిచినప్పుడు ఈవీఎంలపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ మూడు రాష్ట్రాలకే పరిమితమైందన్నారు.

## నా ప్రజలను ఇబ్బంది పెట్టను..

మొదటి పేజీ తరువాయి

రైతుల తరఫున వినతీపత్రాన్ని అందజేశారు. దీంతో సొంత నియోజకవర్గ ప్రజలను నేనే ఎందుకు ఇబ్బంది పెడతానని సీఎం వారితో చెప్పారు. కొడంగల్ ఓ ఏర్పాటు చేసేది ఫార్మాసిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ అని వివరించారు. నియోజకవర్గంలోని యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమని తెలిపారు. కాలుష్య రహిత పరిశ్రమలే ఏర్పాటు చేస్తామని, భూసేకరణ పరిహారం పెంపును పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. లగచర్లలోని భూములనే తీసుకోవాలని లేదని ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. రైతుల బాధలు తనకు తెలుసని, తను కూడా రైతు కుటుంబం నుండే వచ్చానని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా చాలా వెనకబడిందని యువతకు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని సీఎం కమ్యూనిస్టుల నేతలకు చెప్పారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకే పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భూముల సేకరణలో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. వామపక్ష నేతలు ఇచ్చిన రిపోర్టును పరిశీలిస్తామని సీఎం తెలిపారు. మరోవైపు ప్రతిపక్షాలు ప్రభుత్వం కుట్ర చేస్తున్నాయని నేతల మధ్య చర్చ జరిగినట్టు తెలుస్తోంది.

## రూ.18.27కోట్ల దీపావళి బోనస్

మొదటి పేజీ తరువాయి

2023-24 ఆర్థిక సంవత్సరం, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 24 మధ్య పని చేసి రిటైర్డ్ అయిన కార్మికులకు సంబంధించి పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్ (దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27న ఆయా కార్మికుల ఖాతాల్లో దీపావళి బోనస్ జమవుతుందని సీఎండీ ఒక ప్రకటనలో వెల్లడించారు. దాదాపు 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.93,750 చొప్పున మొత్తంగా రూ.18.27కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27న రిటైర్డ్ కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆర్థిక, సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

## మహాయుతి కూటమి'కి నరేంద్ర మోదీ అభినందనలు

మొదటి పేజీ తరువాయి

సుపరిపాలన సాధించిన గెలుపు. సమష్టిగా ఉంటే మనం మరింత ఎత్తుకు ఎదుగుతాం. ఎన్డీయేకు ఇంత చారిత్రిక విజయం అందించిన మహారాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా యువతకు, మహిళలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మహారాష్ట్ర ప్రగతికి అహరహం పాటుపడతామని ప్రజలకు బీజేపీ కూటమి హామీ ఇస్తోంది. జై మహారాష్ట్ర' అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## మెజార్టీ వర్గానికే సిఎం దక్కాలని లేదు

ఈ క్రమంలోనే షిండే చేసిన వ్యాఖ్యలు కూటమిలో కలకలం రేపుతున్నాయి. సీట్లు ఎక్కువ వస్తే సీఎం కావాలని లేదని షిండే చేసిన వ్యాఖ్యలు కూటమిలో కాక రేపుతున్నాయి. కూటమి విజయంలో షిండేదే కీలక పాత్ర అని షిండే శివసేన వర్గం బల్లగుద్ది మరీ చెబుతోంది. సీట్లకు, సీఎం పదవికీ సంబంధం లేదని, సీఎం పదవిపై మిగతా పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన చేసిన వ్యాఖ్యలతో కూటమిలో దుమారం రేగింది. మళ్లీ సీఎం షిండేనే అంటూ ఒకపక్క శివసేనలోని ఆయన వర్గం సంబరాల్లో మునిగిపోయింది. షిండే లేకపోతే బీజేపీకి గెలుపు లేదని శివసేనలోని షిండే వర్గం గట్టిగా వాదిస్తోంది. మహాయతి ఏర్పాటులో షిండేదే కీ రోల్ అని తేల్చి చెబుతున్న పరిస్థితి. సీఎం పదవిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఏక్ నాథ్ షిండే చేసిన వ్యాఖ్యలపై మరాఠా రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కూటమిలోని అన్ని పార్టీలు తమ పార్టీ నేతే సీఎం అంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్న పరిస్థితి ఉంది. కూటమిలోని శివసేన (షిండే) అధికార ప్రతినిధి సంజయ్ షిర్సత్ మాట్లాడుతూ.. ఏక్‌నాథ్‌షిండే సీఎం అనే నినాదంతోనే ఎన్నికలను ఎదుర్కొన్నట్టు చెప్పారు. షిండేను చూసే మహారాష్ట్ర ప్రజలు మహాయుతి కూటమికి ఓట్లేశారని అన్నారు. మహారాష్ట్రకు మళ్లీ షిండే సీఎం అవుతారని తాను విశ్వసిస్తున్నట్టు చెప్పారు. డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్?సీఎం అవుతారని బీజేపీ నేత ప్రవీణ్? దారేకర్? అన్నారు.బీజేపీ నుంచి ఎవరైనా సీఎం పదవి చేపట్టాల్సి వస్తే అది దేవేంద్ర ఫడ్నవీసేనని స్పష్టం చేశారు. మరోవైపు ఎన్సీపీ చీఫ్ డిప్యూటీ సీఎం అజిత్ పవార్ పేరును ఆ పార్టీ నేత అమోల్ మిట్కారీ సీఎం రేసులోకి తీసుకొచ్చారు. ఈ ఎన్నికల్లో ఎన్సీపీ కింగ్ మేకర్ అవుతుందని చెప్పారు. కాగా, పుణెలో డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నెక్ట్స్ మహారాష్ట్ర సీఎం అంటూ పోస్టర్లు కూడా వెలిశాయి. ఈ పోస్టర్లను ఎన్సీపీ నేత సంతోష్ నంగారే ఏర్పాటు చేయగా.. నిమిషాల్లోనే వైరల్‌గా మారాయి.

## వయనాడ్‌లో భారీ విజయం సాధించిన ప్రియాంక

మొదటి పేజీ తరువాయి

024 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీకి వయనాడ్‌లో 3,64,422 ఓట్ల మెజారిటీ దక్కింది. ఈ రికార్డును బద్ధలు కొట్టి అన్న మెజారిటీ రికార్డును తిరగరాసిన చెల్లిగా ప్రియాంక గాంధీ నిలిచింది. అన్ని రౌండ్ల కౌంటింగ్ పూర్తయ్యే సమయానికి వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి 4 లక్షల మెజారిటీ దక్కొచ్చనే అంచనాలున్నాయి. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీకి ప్రజలు రికార్డు స్థాయిలో విజయాన్ని అందిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం రేవంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. వయనాడ్ ప్రజలు ఆమెకు రికార్డు స్థాయి విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఘన విజయంతో తొలిసారిగా ప్రియాంక గాంధీ పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు.

## తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదు

మొదటి పేజీ తరువాయి

ఐదు గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీని ఆ రాష్ట్ర ప్రజలు నమ్మలేదని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారని ఈ ఎన్నికల ద్వారా తేలిందని మాజీ మంత్రి అన్నారు. తెలంగాణలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని హరీశ్ రావు అన్నారు. ఇక్కడ పథకాలు అమలు చేయకుండా మహారాష్ట్రలో రూ.3వేలు ఇస్తామనడాన్ని ఆ రాష్ట్ర ప్రజలు గమనించారని ఆయన చెప్పుకొచ్చారు. రైతు భరోసా ఎగ్గొట్టారని, ఆసరా ఫించన్లను సైతం పక్కన పెట్టేశారని ఆయన చెప్పారు. రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయకపోవడం వంటి అంశాలను మహా ప్రజలు గమనించారని ఆయన తెలిపారు. ఈ అంశాలన్నీ మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్‌పై తీవ్ర ప్రభావం చూపెట్టాయని హరీశ్ రావు అన్నారు. అలాగే జార్ఖండ్ ఎన్నికలపైనా మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై బీజేపీ పార్టీ అక్రమ కేసులు పెట్టిందని, ఆయన్ని అరెస్టు చేసిందని హరీశ్ రావు మండిపడ్డారు. అలాగే హేమంత్ సోరెన్ పార్టీని సైతం చీల్చేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. దీన్ని గమనించిన జార్ఖండ్ ప్రజలు ఎన్నికల్లో బీజేపీని ఓడించారని ఆయన చెప్పారు. బీజేపీ కక్షసాధింపు విధానాలని ప్రజలు హర్షించడం లేదని తేలిపోయిందని అన్నారు. విజయం సాధించిన హేమంత్ సోరెన్‌కు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు హరీశ్ రావు చెప్పారు.

## మహారాష్ట్రలో మహాయుతి జోరు

మొదటి పేజీ తరువాయి

భాజపా నేత దేవేంద్ర ఫడణవీస్‌కే ముఖ్యమంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఫడణవీస్ మహారాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరిస్తారని భాజపా నేత ప్రవీణ్ ధరేకర్ వెల్లడించారు. అలాగే ఆయనతో మహారాష్ట్ర భాజపా అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్కులే భేటీ కానున్నారు. మరోవైపు కమలం పార్టీ అగ్రనాయకత్వం ఆదివారం ముంబయికి కేంద్ర పరిశీలకులను పంపనుందని తెలుస్తోంది. వారు కూటమి పార్టీలతో చర్చలు జరపనున్నారు. ఈనెల 26తో మహారాష్ట్ర అసెంబ్లీ గడువు ముగుస్తున్న నేపథ్యంలో గెలిచిన కూటమి 72 గంటల్లోగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాల్సి ఉంది. ఇదిలాఉంటే.. నాగ్‌పుర్ సౌత్‌వెస్ట్ నియోజకవర్గం నుంచి వెలువడుతోన్న ఫలితాల్లో ఈ మాజీ ముఖ్యమంత్రి ఆధిక్యంలో కొనసాగుతున్నారు.మహాయుతిలోని భాజపా 149, శివసేన 81, ఎన్సీపీ 59 స్థానాల్లో పోటీ చేశాయి. విపక్ష ఎంవీఏలోని కాంగ్రెస్ 101, శివసేన (ఐటటరజీల) 95, ఎన్సీపీ (÷ూఖ) 86 సీట్లలో బరిలో దిగగా.. బీఎస్పీ 237 చోట్ల, ఎంఐఎం 17 స్థానాల్లో పోటీ చేశాయి. మహాయుతి తొలి విజయాన్ని దక్కించుకుంది. వడాలలో 59,764 ఓట్ల మెజార్టీతో భాజపా అభ్యర్థి కాళిదాస్ నీలకంఠ్ గెలుపొందారు.

## అత్యంత ధనవంతుడిగా ఎలాన్ మస్క్

మొదటి పేజీ తరువాయి

కంపెనీ స్టాక్స్ శుకవారం 3.8శాతం లాభంతో 352.56 డాలర్ల వద్ద ముగిసింది. గత మూడేళ్లలో ఇంత స్థాయికి పెరగడం ఇదే తొలిసారి. స్టాక్స్ పెరుగుదల నేపథ్యంలో మస్క్ సంపద 7 బిలియన్లు పెరుగుదల నమోదైంది. కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌తో ఎలాన్ మస్క్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు మద్దతుగా ఎలాన్ మస్క్ ప్రచారం నిర్వహించారు. ఆయనకు 100 మిలియన్ డాలర్స్‌ని విరాళంగా అందించారు. అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక ట్రంప్.. మస్క్‌ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (%ఱూ+జు%) చీఫ్‌గా నియమించారు. భారతీయ వ్యాపారవేత్త వివేక్ రామస్వామితో కలిసి ఈ హెూదాలో పని చేయనున్నారు. ప్రస్తుతం ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో 235.3 బిలియన్లతో ఒరాకిల్ చైర్మన్ లారీ ఎల్లిసన్ రెండోస్థానంలో ఉన్నారు. ఎల్లిసన్ కంటే 80 బిలియన్ల సంపదతో కుబేరుల జాబితాలో మస్క్ నెంబర్ వన్‌గా నిలిచారు. మస్క్ సంపదలో ఎక్కువ సంపద టెస్లా నుంచే వస్తున్నది. అయితే, చారిత్రాత్మకంగా ఆదాయం పెరిగినా.. టెస్లా షేర్లు 2021 చివరి మాసం తర్వాత ఆల్‌టైమ్ హై నుంచి 14శాతం వరకు తగ్గాయి.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ,
లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# విద్యామందిర్ స్కూల్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక డివిజన్ లాలాపేటలోని విద్యామందిర్ హైస్కూల్ ఆధ్వర్యంలోకిమ్స్ ఫౌండేషన్ రీసెర్చ్ సెంటర్ సౌజన్యంతో స్కూల్ ఫౌండర్ డా. కె.ఈ. సాల్మోన్ స్మారకార్థం ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. కిమ్స్ హాస్పిటల్కు చెందిన వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొని దాదాపు 600 మందికి ఆర్థోపెడిక్, కార్డియో, పీడియాట్రిక్, గైనకాలజి, జనరల్ ఫిజీషియన్ వంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యామందిర్ స్కూల్ ప్రిన్సిపాల్ రీనా మాధురీ, వైస్ ప్రిన్సిపాల్ షారోన్ ప్రియదర్శిణి, రత్నాకర్, ఉపాధ్యాయ బృందం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# చీర్యాల లక్ష్మీనరసింహా ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు...

**తెలంగాణవీణ, కీసర :**

కార్తీక మాసం సందర్భంగా కీసర మండలం చీర్యాలలోని లక్ష్మీనరసింహా దేవస్థానంలో శనివారం నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల్లో భక్తులు పాల్గొని పూజలు చేపట్టారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవస్థానము ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్, ఫౌండర్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్, ఆలయ ధర్మకర్త శ్రీహరి గౌడ్, హరిగౌడ్, శివసాయి గౌడ్ లు పాల్గొన్నారు



# బీసీ కమిషన్ అధ్యక్షుడు చక్రపానికి వినతి.. బీసీ కార్పొరేటర్ సునీత యాదవ్

**తెలంగాణ ,వీణ, ,మల్కాజ్గిరి..**

ఎన్నికల ముందు ఇచ్చిన బిసి డిక్లరేషన్ ను అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు శనివారం బీసీ కమిషన్ అధ్యక్షుడు చక్రపాణిని కలిసి వినతి పత్రం అందజేశారు .బిజెపి బీసీ కార్పొరేటర్లు మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్%ళి8:31 జూఎ, 23/11/2024ది% ం91 70323 90164: ఆలే భాగ్యలక్ష్మి, సురేఖ ,రాకేష్ జైస్వాల్ రామ్ నగర్ కార్పొరేటర్ రవి చారి, లాల్ సింగ్ రచన శ్రీ, దీపిక, సుప్రియ, తదితరులు పాల్గొన్నారు






# కాంగ్రెస్ విజయంపై కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు





**తెలంగాణవీణ - కూకట్ పల్లి....**



ఇటీవల జరిగిన జార?ండ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై, తెలంగాణ కాంగ్రెస్ నాయకుల్లో ఉత్సాహం నింపింది, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల నగర్ లోని పార్టీ కార్యాలయంలో, నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో, శనివారం జార?ండ్ లో పార్టీ విజయానికి, పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ కేరళలోని వయనాడ్ లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా, సంతోషం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచిపెట్టి , బాణాసంచా కాల్చి, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ ,సోనియా గాంధీ నాయకత్వం, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, సంజీవ, తూము మనోజ్, రాజేందర్ ,శివ చౌదరి, అరుణ్, నయీమ్, నరేందర్, రమణ, బాలరాజు ,సతీష్ గౌడ్, మరియు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆఫీసర్స్ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తా

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి.**

ఆఫీసర్స్ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. శనివారం మౌలాలి డివిజన్ పరిధిలోని సాయినాథ్ పురం ఆఫీసర్స్ కాలనీలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాలనీవాసులతో సమావేశం ఏర్పాటుచేశారు .ఈ సందర్భంగా కాలనీ వాసులు మైనంపల్లి హనుమంతరావు మాకు షెడ్డు వేయడానికి సహకరించి పార్కు అభివృద్ధికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపినారు ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, చంద్రశేఖర్, డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్ ఫెడరేషన్ అధ్యక్షుడు చుంకు శ్రీనివాస్, లోహిత్ రెడ్డి,వేంకటేశ్వర రావు, వంశీ వంశీ మోహన్, శ్రీనివాస్, సలీం, ఫారుక్, లోకనాథం, సంపత్ గౌడ్, మిర్యాల రామచందర్, ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు




# చేగుంట మండల కేంద్రంలో కట్టే మిషన్లో కరెంట్ షాట్ తగిలి కూలి మృతి

**తెలంగాణ వీణ నవంబర్23**

చేగుంట : కట్టే మిషన్ లో పనిచేస్తున్న వ్యక్తికి కరెంట్ షాక్ తగిలి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన సంఘటన చేగుంట మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన మెండే నర్సింలు (41) చేగుంట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కట్టేలమిషన్ లో దినసరి కూలిగా పని చేస్తాడు. శనివారం ఉదయం కూలీ పని చేయడం కోసం వచ్చిన నర్సింలు, సామిల్ యజమాని గర్ధాస్ రామారావు కలిసిదరంపం దారు పడుతుండగా ప్రమాదవశాత్తు మిషన్ కు కరెంటు సరఫరా కాగా షాక్ తగిలింది. రంపము దారు పడుతున్న నరసింహులు, రామారావులకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించే లోపు నరసింహులు మృతి చెందాడు. తీవ్రంగా గాయపడ్డ రామారావు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కరెంట్ షాక్ తో మృతి చెందిన నర్సింలు మృతదేహన్ని తూప్రాన్ ఏరియా ఆసుపత్రికితరలించారు.మృతుడు నరసింహులు భార్య యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు,



# మహారాష్ట్ర లో బిజెపి ఘన విజయం

## సంబరాలలో మల్కాజ్గిరి బిజెపి శ్రేణులు ఒకరికొకరు స్వీట్లు పంచుకొని నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు

**తెలంగాణ వీణ ,మల్కాజిగిరి..**

మహారాష్ట్రలో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా శనివారం మల్కాజిగిరి బిజెపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు పంచుకొని నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. రానున్న రోజుల్లో బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, బిజెపి నేతలు ఉడత నవీన్, వీకే మహేష్ ముదిరాజ్, ప్రియతమ రామకృష్ణ, డాక్టర్ నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు





# చేగుంట మోడల్ స్కూల్లో నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

**తెలంగాణ వీణ చేగుంట నవంబర్ 23**

చేగుంట మోడల్ స్కూల్లో నీటి సమస్య ఉందని తెలుసుకొని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పరిశీలించడానికి వెళ్లిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు ప్రిన్సిపాల్ మేడం ను కలిసి నీటి సమస్యను అడిగి తెలుసుకుని త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ కొండే శ్రీనివాస్ బీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు మొజంమిల్ కాశ బోయిన మహేష్ కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్ ఫిషర్మెన్ సోమ వెంకటేష్ కర్రె సాయి





# నూతన డ్రైనేజీ పనులు ప్రారంభం...

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి..**

నేరేడ్ డివిజన్ యాప్రాల్ పరిధిలోని చిన్న కందిగూడ లో డ్రైనేజీ వ్యవస్థ తో బాధపడుతున్న విషయం ను స్థానికులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకుపోగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వ నిధులతో చిన్న కంది గూడలో సుమారు రూ. 20 లక్షల నిధులను ను మంజూరు చేయించారు. శనివారం నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా స్థానికులు డ్రైనేజీ వ్యవస్థ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి చొరవ తో డ్రైనేజీ కి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. డివిజన్ పరిధిలో స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే, వెంటనే మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎస్ఆర్ ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్, కుట్టి శ్రీనివాస్ యాదవ్, కె చెన్నారెడ్డి, గోకుల్, మహేష్, లింగం, ఎం మహేందర్ కుమార్, కే ప్రవీణ్ కుమార్, కే రామ్ కుమార్, డి అనిల్ కుమార్, ఎం రాజేష్, జె రాజశేఖర్, పి వెంకటేష్, కె సురేందర్, పి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# బండి రమేష్ ఆధ్వర్యంలో సాలార్ మూవీ బాలనటుల జన్మదిన వేడుకలు

**తెలంగాణవీణ – కూకట్ పల్లి...**

సలార్, దేవగుడి, మిషన్ ఇంపాజిబుల్ తదితర చిత్రాల్లో చిన్నప్పటి హీరో క్యారెక్టర్, హీరో ఫ్రెండ్ క్యారెక్టర్ వేసిన రిక్కీ రాయ్ జన్మదిన వేడుకలు, శనివారం బాలనగర్ లో ఘనంగా జరిగాయి, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ , ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు, ఈ సందర్భంగా రమేష్ రిక్కీరాయ్ ను ఆశీర్వదించారు, భవిష్యత్తులో మరిన్ని చిత్రాల్లో నటించి మంచి నటుడిగా గొప్ప పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, సంజీవ, తూము మనోజ్, అరుణ్, నయీమ్, నరేందర్, రాజేందర్, శివ చౌదరి, రమణ, బాలరాజు, సతీష్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.






# అదానీకి యూఎస్ సెక్యూరిటీ ఎక్ఛేంజ్ కమిషన్ సమన్లు

## లంచం ఆరోపణలపై వైఖరిని స్పష్టంచేయాలని కోరిన కమిషన్

**న్యూఢిల్లీ,నవంబర్23(తెలంగాణ వీణ):**

అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు గౌతమ్ అదానీతో పాటు ఆయన మేనల్లుడు సాగర్‌కు యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ కమిషన్ సమన్లు జారీ చేసింది. సోలార్ ఎనర్జీ కాంట్రాక్టులను పొందేందుకు 265 మిలియన్ డాలర్ల (రూ. 2,200 కోట్లు) లంచం ఇచ్చారన్న ఆరోపణలపై తమ వైఖరిని స్పష్టం చేయాలని కమిషన్ కోరింది. అహ్మదాబాద్‌లోని అదానీ శాంతివన్ ఫామ్ నివాసానికి, అలాగే మేనల్లుడు సాగర్ బోడక్‌దేవ్ నివాసానికి సమన్లు పంపింది. ఈ నెల 21న న్యూయార్క్ ఈస్టర్న్ కోర్టు నుంచి నోటీసులు పంపింది. సమన్లు అందుకున్న 21 రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని చెప్పింది. అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ గౌతమ్ అదానీ అమెరికన్ ఇన్వెస్టర్లను మోసం చేశారని, ప్రభుత్వ అధికారులకు లంచం ఇచ్చినట్లు యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ కమిషన్ ఆరోపించిన విషయం తెలిసిందే. సోలార్ ప్రాజెక్టు కాంట్రాక్టులు పొందేందుకు భారతీయ అధికారులకు 250 మిలియన్ డాలర్లు లంచం ఇచ్చినట్లు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అమెరికాలో క్రిమినల్ అభియోగాలను ఎదుర్కొంటున్నారు. గౌతమ్ అదానీపై విదేశీ లంచం, సెక్యూరిటీల మోసం, వైర్‌ఫ్రాడ్ కుట్ర, సంబంధిత అభియోగాలు నమోదైన విషయం తెలిసిందే. రెండు దశాబ్దాల్లో రెండు బిలియన్ డాలర్ల విలువైన సోలార్ కాంట్రాక్టులు దక్కించుకునేందుకు అదానీ 250 మిలియన్ డాలర్లకుపైగా లంచం ఇచ్చినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అయితే, అదానీ గ్రూప్ ఆరోపణలను ఖండించింది. కంపెనీ కార్యకలాపాలు అన్నిరంగాల్లో పారదర్శకత, నిబద్ధతను ప్రదర్శిస్తామని పేర్కొంది. వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులకు పూర్తిగా కట్టుబడి ఉండే చట్టాలను గౌరవించే సంస్థ అని పేర్కొంది.

# మహారాష్ట్రలో బిజెపి గెలిచిన సందర్భంగా నాచారం డివిజన్లో బిజెపి సంబరాలు పోతగాని గోపాల్ గౌడ్..

**తెలంగాణ వీణ/నాచారం:**

భారతీయ జనతా పార్టీ మహారాష్ట్రలో భారీ విజయాన్ని పొందినందుకు నాచారం డివిజన్ పరిధిలో అంబరాన్ని అంటిన సంబరాలు.మహారాష్ట్ర లో జరిగిన ఎన్నికలలో బిజెపి కూటమి భారీ విజయాన్ని సొంతం చేసుకుని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా నాచారం డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో బాణా సంచాలు కాల్చి స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్,జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,శ్రీధర్ రెడ్డి,చంద్రమౌళి,అభిషేక్ గౌడ్,నవీన్ గౌడ్,గోపి,క్రాంతి కుమార్,వెంకట్ నాయక్,ఓరుగంటి వెంకటేష్, పాదం వెంకటేష్ రమేష్,సురేందర్,గుప్త, వెంకటేశ్వర్లు,మూలం వెంకటేష్, వెంకటేష్,నవీన్ రెడ్డి,మంజుల వాణి మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణ వీణ చేగుంట నవంబర్ 23**

మెదక్ జిల్లా చేగుంట : అర్హులైన లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిది లోని బోనాల గ్రామనికి చెందిన మటం దశరథం లబ్ధిదారులకు 60,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు,పట్టణ యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,దుబ్బాక యూత్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్,అమర్ రెడ్డి,సోలిపేట ప్రసాద్ రెడ్డి, పద్మ రెడ్డి,ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, , కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ ఫిషర్ మెన్ సోమా వెంకటేష్,,సినియర్ నాయకులు మొజామిల్, కాశ బోయిన మహేష్ బోనాల గ్రామ అధ్యక్షుడు పుల్లూరి రమేష్,వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 29 రాష్ట్రాల్లో బెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి

## రేవంత్ రెడ్డిది మిడిల్ క్లాస్ మెంటాలిటీ

## టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ప్రశంసలు

**హైదరాబాద్,నవంబర్23(తెలంగాణ వీణ):**

ఇండియాలోని 29 రాష్ట్రాల్లో బెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి అంటూ టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ప్రశంసలు కురిపించారు. ఓ టీవీ ఇంటర్వ్యూలో బండ్ల మాట్లాడుతూ%ూ% ఆయనది ఈరోజుకు కూడా మిడిల్ క్లాస్ మెంటాలిటీ అని చెప్పారు. ముఖ్యమంత్రిని అనే అహంభావం అస్సలు లేదని అన్నారు. ఇదివరకు ఉన్న సీఎంను కలవాలంటే ఎంత కష్టం ఉండేదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. పదేళ్లపాటూ మంత్రులనే కలవలేదని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఉన్న బ్యూటీ వాళ్ల కుటుంబమే అని కొనియాడారు. ఎవరని అయినా రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకుని పేరు పెట్టి పిలుస్తారని చెప్పారు. ఇదిలా ఉంటే బండ్ల గణేష్ నిర్మాతగా, నటుడుగా ఎంతో పేరు సంపాదించుకున్నారు. మొదట కమిడియన్ గా కెరీర్ ప్రారంభించినప్పటికీ ఆ తరవాత నిర్మాతగా ఎంట్రీ ఇచ్చారు. తీన్ మార్ సినిమాకు నిర్మాతగా చేయగా ఆ సినిమా నష్టాలను తెచ్చిపెట్టింది. అయినప్పటికీ వెనకడుగు వేయకుండా పవన్ కల్యాణ్ తో గబ్బర్ సింగ్ సినిమాను నిర్మించారు. ఈ సినిమాతోనే బండ్లకు నిర్మాతగా గుర్తింపు వచ్చింది. ఆ తరవాత చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయినప్పటికీ సినిమాలను నిర్మిస్తున్నారు.

# మల్కాజిగిరి డివిజన్ లో కార్పొరేటర్ శ్రావణ్ పర్యటన..

**తెలంగాణ వీణ ,మల్కాజిగిరి.**

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోనివిష్ణుపురి కాలనీ లో వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి కార్పొరేటర్ శ్రావణ్ పర్యటించారు.ఈ సందర్భంగా వాటర్ ప్రెషర్ సమస్యను పరిష్కరించాలని, మోరి సిల్ట్ ను రోడ్ల పై వదిలి వేయకుండా ఎత్తించాలని అధికారులకు సూచించారు.అదే విధంగా అప్కారి సీఐ కార్యాలయం ముందు జరుగుతున్న ఛాంబర్ పనులలో నాణ్యత పరిశీలించారు.అక్కడ ఉన్న ఓపెన్ నాలా కు ప్రత్యాయమానంగా నూతనగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వెయ్యడం తో ఓపెన్ నాలను పూడ్చాలని, వాటర్ హార్వెస్టింగ్ పిట్స్ ఏర్పాటు చేసుకునే లా ప్రజలను ప్రోత్సాహించాలని కోరడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమం లో వాటర్ వర్క్ మేనేజర్ నవీన్, రవి, మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్, రాజేష్, యాకుబ్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలో ఉన్న నల్లచెరువు మురికిని తొలగించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదేశానుసారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో ఉన్న నల్లచెరువు కింద ఉన్న బి సీ కాలని పెద్దమోరి మూసి మురికిని తలపిస్తుండగా దానినంతా కూడా మున్సిపల్ సిబ్బంది జే సి బి డోజర్ మరియు మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేపిస్తున్న యాదాద్రి మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ మరియు యాదాద్రి మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి మున్సిపల్ ఎస్ ఐ కిరణ్ బాబు







# తార్నాక లో ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు..

**తెలంగాణ వీణ/తార్నాక:**

బీజేపీ రాష్ట్ర నాయకులు బండ చంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు మధ్యన ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్చాలను అందజేసి స్వీట్లను పంపిణీ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొన్నే సంపత్, మల్లి కంటి వీరన్న, రాజకుమార్ ,మణికంత, పెయింటర్ శీను, గునిగంటి కేదారి, టెంపుల్ సాయి తో పాటు పలువురు పాల్గొన్నారు. బిజెపి గెలుపుతో మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి ఆధ్వర్యంలో తార్నాకలో సంబురాలు......తార్నాకలో



బిజెపి సంబరాలు మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి, ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడం పై తార్నాకలో బిజెపి నేతలు సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంచుకుంటూ పటాసులు కాలుస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, నాయకులు కనకట్ల హరి, రవి ప్రసాద్ గౌడ్, దిశా కమిటీ సభ్యురాలు శారద మల్లేష్, తార్నాక డివిజన్ అధ్యక్షులు రాము వర్మ, పోచయ్య యాదవ్, వీరన్న, సంపత్, మణికంత, పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బందికి రివార్డులు అందజేసిన సిఐ రమేష్ కుమార్..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలు నిర్వహించిన సి ఐ రమేష్ కుమార్.. స్టేషన్లో ట్రైనీ వెహికిల్ ని పరిశీలించారు.పోలీస్ సిబ్బందితో డ్రిల్ చేశారు.పోలీస్ కిట్లు,రికార్డుల్లో నమోదు అయిన కేసులపై ఎఫ్ ఐ ఆర్ లను పరిశీలించి నిందితులకు శిక్ష పడేలా సూచించారు.సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ సిబ్బంది ఎస్ఐ అనీల్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,కానిస్టేబుల్ విజయ్ కుమార్,రవీందర్,ఉమెన్ కానిస్టేబుల్ స్వాతి వారిని అభినందించి రివార్డ్ లను అందజేశారు సీఐ రమేష్ కుమార్.





## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపుతో సికింద్రాబాద్ లో బిజెపి శ్రేణుల సంబరాలు

**తెలంగాణ వీణ,హైదరాబాద్....**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పలుచోట్ల బిజెపి శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ సీతాఫల్మండి డివిజన్లో కన్వీనర్ కందడి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవాలు జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు మేకల సారంగపాణి, రవి ప్రసాద్ గౌడ్,కనకట్ల హరి, ప్రభు గుప్తా, మధ్యర్ల శ్యాంసుందర్, వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, సెతి మహేష్ ,అనిత , సాయి, దత్తు, రవీందర్, శ్రీనివాస్ చారి, అంబాల రాజేశ్వరరావు, రాము వర్మ, డివిజన్ అసెంబ్లీ జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## అనారోగ్యం తో ఉన్న జర్నలిస్ట్ జాన్ కు ఆర్థిక సహాయం..

### కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

**తెలంగాణ ,వీణ, ,మల్కాజిగిరి..**

ఆపదలో ఉన్న ప్రతి జర్నలిస్టుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తెలిపారు. శనివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో నివాసం ఉంటున్న జర్నలిస్టు జాన్ , పక్షవాతంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇంటికి చేరుకున్న జర్నలిస్ట్ జాన్ కు శనివారం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ దంపతులు అండగా నిలిచారు. జాన్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు తమ వంతు సహాయంగా 15000 వేలు ఆర్థిక సాయం అందచేసారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సింగరావు శ్రీనివాసరావు పాల్గొన్నారు



## యాదాద్రి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సృజన..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సృజన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వేదపండితులు వేదమంత్రాలతో వారిని ఆశీర్వదించారు.అనంతరం ఆలయ ఈఓ భాస్కరరావు స్వామివారి అభిషేక మహా ప్రసాదం లడ్డూను అందజేశారు.



## పెన్షన్ దారుడు మరణిస్తే భార్యకు నెల రోజుల్లోనే పెన్షన్

### పింఛన్ దారులకు తీపికబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం

**అమరావతి,నవంబర్23(తెలంగాణ వీణ):**

పెన్షన్‌దారుడు మరణిస్తే భార్యకు వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెన్షన్‌దారుడు నవంబర్ 1 తరువాత మరణిస్తే మరణ ధ్రువీకరణ పత్రాన్ని పింఛనుదారుడి భార్య నవంబర్ 15 లోపు గ్రామ, వార్డు సచివాలయాలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు అందచేస్తే, ఆమోదం పొందిన తరువాత డిసెంబర్ 1 నుంచి వితంతు పెన్షన్ మంజూరు చేస్తారు. ఒకవేళ నవంబర్ 15 తరువాత అందజేస్తే, 2025 జనవరి 1న నుంచి వితంతు పెన్షన్ మంజూరు చేస్తారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి జి. వీరపాండియన్ ఉత్తర్వులు విడుదల చేశారు.జీవిత భాగస్వామి పెన్షన్ మంజూరు కోసం ప్రామాణిక ఆపరేటింగ్ విధానం (ఎస్ఓపీ) ఇచ్చారు. కుటుంబ పోషణ కోసం ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఇప్పటికే ఉన్న పెన్షనర్ మరణిస్తే, జీవిత భాగస్వామి పెన్షన్ (వితంతువు) మంజూరు చేస్తారు.

1. పెన్షనర్ మరణం నవంబర్ 1, లేదా తరువాత సంభవించింది, జీవిత భాగస్వామి పెన్షన్ డిసెంబర్ 1 నుండి ప్రాసెస్ చేయబడుతుంది.

2. ప్రతి నెలా పెన్షన్ల పంపిణీ పూర్తయిన తర్వాత, చెల్లించని పెన్షనర్ల రిమార్క్లు క్యాప్చర్ ప్రొవిజన్ మొబైల్ యాప్‌లో డిస్బర్స్‌మెంట్ ఫంక్షనరీ ద్వారా క్యాప్చర్ చేయడానికి ప్రారంభించబడుతుంది.

3. పెన్షనర్ కోసం డెత్ రిమార్క్ క్యాప్చర్ చేసేటప్పుడు, జీవిత భాగస్వామి వివరాలు, జీవిత భాగస్వామి ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ వంటివి తీసుకుంటారు.

4. పెన్షన్ డిస్బర్స్‌మెంట్ ఫంక్షనరీ ద్వారా మరణించిన పింఛనుదారు వివరాలు నిర్ధారణ కోసం పంచాయితీ సెక్రటరీ/ వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీకి పంపుతారు.

5. వెల్ఫేర్ %డ% ఎడ్యుకేషన్ అసిస్టెంట్/ వార్డ్ వెల్ఫేర్ %డ% డెవలప్‌మెంట్ సెక్రటరీ మరణ ధృవీకరణ పత్రాన్ని అప్‌లోడ్ చేయాలి. జీవిత భాగస్వామి సాధారణ అర్హత ప్రమాణాలతో ధృవీకరించాలి.

6. పెన్షన్ స్వీకరించిన తర్వాత మరణించిన సందర్భంలో పెన్షన్స్ పోర్టల్‌లోని వెల్ఫేర్ %డ% ఎడ్యుకేషన్ అసిస్టెంట్/ వార్డ్ వెల్ఫేర్ %డ% డెవలప్‌మెంట్ సెక్రటరీ లాగిన్‌లో పెన్షనర్ డెత్ సర్టిఫికేట్, జీవిత భాగస్వామి ఆధార్ నంబర్ వంటి అప్‌లోడ్ చేయాలి. అప్పుడు అవసరమైన పత్రాలతో పాటు జీవిత భాగస్వామి పెన్షన్‌ను కూడా ప్రాసెస్ చేస్తారు.

7. అర్హత గల దరఖాస్తులు పెన్షన్ మంజూరు కోసం ఎంపీడీవో/ మున్సిపల్ కమిషనర్‌లకు పంపుతారు.

8. ఎంపీడీవో/మున్సిపల్ కమీషనర్లు అర్హత ప్రకారం మంజూరు చేయొచ్చు. తిరస్కరించవచ్చు.






# మహా విజయంపై చంద్రబాబు హర్షం

**అమరావతి,నవంబర్23(తెలంగాణ వీణ):**

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మహాయుతీ కూటమి చారిత్రాత్మక విజయానికి ఆయన 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోడీ నేతృత్వాన్ని ప్రజలు నమ్మి ఇచ్చిన విజయం.. మోడీ పరివర్తనాత్మక ఆలోచనలు, వికసిత భారత్‌ను సాధించే విధానాలను ప్రజలు నమ్మారని చంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం.. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌కు చంద్రబాబు ఫోన్ చేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం దిశగా దూసుకెళ్తున్నది. ఇప్పటివరకు వెల్లడైన ఫలితాల ప్రకారం ఆ కూటమి 229 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా.. మహా వికాస్ అఘాడీ 51 చోట్ల లీడ్‌లో కొనసాగుతున్నది. ఇది మ్యాజిక్ ఫిగర్ 145 కంటే చాలా ఎక్కువ. మరోసారి మహారాష్ట్రలో బీజేపీ అధికారాన్ని చేపట్టబోతోంది. ఈ క్రమంలో మహాయుతి కూటమికి ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు చెప్పారు.



# మహాయుతి కూటమి'కి నరేంద్ర మోదీ అభినందనలు

**న్యూఢిల్లీ,నవంబర్23(తెలంగాణ వీణ):**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన 'మహాయుతి కూటమి'కి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఇది అభివృద్ధికి, సుపరిపాలనకు ప్రజలు అందించిన విజయమని అభివర్ణించారు. ఐక్యంగా మరిన్న విజయతీరాలను సాధించాలని అభిలషించారు. 'ఇది అభివృద్ధి విజయం. సుపరిపాలన సాధించిన గెలుపు. సమష్టిగా ఉంటే మనం మరింత ఎత్తుకు ఎదుగుతాం. ఎన్డీయేకు ఇంత చారిత్రిక విజయం అందించిన మహారాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా యువతకు, మహిళలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మహారాష్ట్ర ప్రగతికి అహరహం పాటుపడతామని ప్రజలకు బీజేపీ కూటమి హామీ ఇస్తోంది. జై మహారాష్ట్ర' అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

## ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు

**అమరావతి,నవంబర్23(తెలంగాణ వీణ):**

దక్షిణ అండమాన్ సమీపంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. రెండు రోజుల్లో అది వాయుగుండంగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. నేటి నుంచి ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. రాయలసీమలో భారీ వర్షాలు కురవొచ్చని తెలిపింది. ఈ అల్పపీడనం తుఫాన్‌గా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తర్వాత తీవ్ర వాయుగుండంగా బలహీనపడి, 27 నాటికి తమిళనాడు లేదా ఏపీలో తీరం దాటుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక.. అల్పపీడనం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప, నంద్యాల, పశ్చిమ గోదావరి, పల్నాడు, కోనసీమ, అల్లూరి సీతారామరాజు , ఏలూరు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడనున్నాయి. ఇక తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. హైదరాబాద్‌లో రాత్రి పూట చలి మరింతగా పెరగనుంది.అయితే, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. పశ్చిమ-వాయువ్య దిశగా పయనిస్తూ దక్షిణ బంగాళాఖాతంలోని నవంబర్ 25న వాయుగుండం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.. వాయువ్య దిశగా కదులుతూ తదుపరి 2 రోజుల్లో తమిళనాడు-శ్రీలంక తీరాలు వైపు వెళ్లే అవకాశం ఉందని పేర్కొంది.. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్, రాయలసీమలో ఈరోజు, రేపు, ఎల్లుండి తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనావేసింది..

# ఏపీలో గిరిపుత్రులకు గుడ్ న్యూస్

## గిరిశిఖర గ్రామాల్లో వైద్య సదుపాయాల పై ముందడుగు

## గ్రామాల్లోనే ఆసుపత్రులు ఏర్పాటు నిర్ణయం

**అమరావతి,నవంబర్23(తెలంగాణ వీణ):**

రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీలోని గిరిశిఖర ప్రాంతాల్లో నివాసముంటున్న గిరిజనుల సమస్యల పై ఏపి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దశాబ్దాలుగా కనీస మౌలిక సదుపాయాలైన విద్య, వైద్యం, త్రాగునీరు సదుపాయాలు లేక నానా అవస్థలు పడుతూ జీవనం సాగిస్తూ వస్తున్న గిరిజనుల సమస్యలకు చెక్ పెట్టేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. అందులో ప్రధానంగా వైద్య సదుపాయాల పై ముందడుగు వేసింది. ఇప్పటివరకు గిరిశిఖర గ్రామాల్లో ఏ చిన్నపాటి అనారోగ్య సమస్య తలెత్తినా వైద్యసేవలకు డోలి మోతలు తప్పేవి కావు. వైద్య సేవల కోసం కిలోమీటర్ల కొద్దీ డోలిమోతతో కొండపై నుండి కిందకు దిగి మైదాన ప్రాంతంలో ఉన్న ఆసుపత్రికి తరలించాల్సిన పరిస్థితి. ఇక గర్భిణీ మహిళల పరిస్థితి మరింత దయనీయం. పురిటి నొప్పులతోనే కుటుంబసభ్యుల సహకారంతో డోలిమోతలతో గంటల తరబడి ప్రయాణించి ఆసుపత్రికి చేర్చాల్సిన హృదయ విధార ఘటనలు నిత్యం కనిపిస్తుంటాయి. అనేకమంది గర్భిణీ మహిళలు, వృద్ధులు అనారోగ్యంతో గిరి శిఖర ప్రాంతం నుండి మైదాన ప్రాంతంకు డోలిలో ప్రయాణించే క్రమంలోనే సకాలంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం గిరిజనులు ఎదుర్కొంటున్న ఈ కష్టాల పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు.గిరిశిఖర గ్రామం నుండి మైదాన ప్రాంతానికి రోడ్డు మార్గం లేని గ్రామాల్లోనే ఈ పరిస్థితి కనిపిస్తుంటుంది. గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించేందుకు రోడ్డు వేయాలంటే అటవీ ప్రాంతం కావడంతో పర్యావరణ అనుమతులు అడ్డంకిగా మారేవి. దీంతో రహదారి సౌకర్యం ఏర్పాటుకు ప్రభుత్వానికి సాధ్యం కావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో నేరుగా గిరిశిఖర గ్రామాల్లోనే ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. అందులో భాగంగా ఒక కంటైనర్ ను గ్రామంలోనే ఏర్పాటు చేసి ఆ కంటైనర్ లోనే డాక్టర్స్ తో పాటు మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచనున్నారు. ఈ ఆసుపత్రిలోనే వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్స, శస్త్ర చికిత్సలు సైతం చేసేలా ఏర్పాటు చేశారు. కంటైనర్ కూడా అధునాతన బిల్డింగ్ ను తలదన్నేలా అన్ని హంగులతో ఏర్పాటు చేశారు. ఈ కంటైనర్ ఆస్పత్రి డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ ను తలపిస్తుంది. డాక్టర్ గది, సిబ్బంది గదితో పాటు నాలుగు బెడ్స్ కూడా ఉన్నాయి. దీంతో పాటు రోగుల సౌకర్యం కోసం టివి, ఒక బాల్కనీ కూడా ఉంది. ఈ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేసేందుకు అధునాతన సామగ్రిని కూడా అందుబాటులో ఉంచారు. ఈ ఆసుపత్రి ఏర్పాటుతో గిరి శిఖర గ్రామాల్లో గిరిజనులకు ఏ చిన్నపాటి ఆరోగ్య సమస్య తలెత్తినా క్షణాల్లో చికిత్స అందించే వాతావరణం నెలకొంది. ఇందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సొంత నియోజకవర్గంలోని సాలూరు మండలం కరడవలస గిరిశిఖర గ్రామంలో ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. ఇప్పటికే అన్ని అధునాతన పరికరాలతో ఏర్పాటు చేసిన ఈ కంటైనర్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. ఈ కంటైనర్ ఆసుపత్రికి గిరి ఆరోగ్య కేంద్రం అని నామకరణం చేశారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన కంటైనర్ ఆసుపత్రితో గిరిశిఖర గ్రామంలోని గిరిజన కష్టాలు తొలగాయనే చెప్పవచ్చు. కిలోమీటర్ల దూరం డోలితో వెళ్తున్న గిరిజనులకు ఇక పై అలాంటి పరిస్థితులు ఉండవనే చెప్పాలి. గిరి ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో లేని వైద్య సేవల కోసం రోగులను మైదాన ప్రాంతాలకు త్వరితగతిన తరలించేందుకు ఫీడర్ అంబులెన్స్ సైతం అందుబాటులోకి తెచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో గిరిశిఖర గ్రామాల్లో మరణాలు సంభవించకూడదనే ప్రధాన లక్ష్యంతో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కంటైనర్ హస్పటల్ ప్రతిపాదనలతో గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహారాష్ట్రలో పవన్ కళ్యాణ్ ప్రచారం..

## పవన్ కళ్యాణ్ అడుగుపెట్టిన ప్రతీ చోట విజయమే

**అమరావతి,నవంబర్23(తెలంగాణ వీణ):**

మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయంతో కూటమి పార్టీ నేతలు సంతోషంలో మునిగిపోయారు. ఇప్పటికే వెలువడిన ఫలితాల్లో అద్భుత ఫలితాలతో అధికార పీఠాన్ని అందుకోవడం ఖరారైంది. ఈ తరుణంలోనే జనసైనికులు సైతం పండుగ చేసుకుంటున్నారు. ఎందుకంటే.. మహారాష్ట్రలో పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన అన్ని చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. దాంతో.. పవన్ ఎంటర్ అయితే.. విన్నింగ్ మారిపోతుంది అంటూ పంచ్ డైలాగులు పేర్చుతూ.. సంబరపడిపోతున్నారు. తెలంగాణాతో సుదీర్ఘ సరిహద్దు పంచుకునే మహారాష్ట్రలో తెలుగు వారి ప్రభావం ఎక్కువగానే ఉంటాయి. బోర్డర్ నియోజకవర్గాల్లో తెలుగు ప్రజలు.. అక్కడి విజయాన్ని ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారు. ఈ కారణంగానే.. పవన్ సాయాన్ని కోరారు.. కూటమి పార్టీలు. దాంతో.. రంగంలోకి దిగిన పవన్.. మహారాష్ట్రలో విస్తృతంగా ప్రచారం చేశారు. బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించి.. ఓట్లు అభ్యర్థించారు.అక్కడ పవన్ ప్రసంగాలకు సైతం మంచి స్పందన వచ్చింది. అప్పటి ఎఫెక్ట్.. ఇప్పటి ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన అన్నిచోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో.. అంతా పవన్ మ్యానియా అంటూ సంబరపడిపోతున్నారు.. డిప్యూటీ సీఎం అభిమానులు.కూటమి తరఫున పుణే, బల్లార్ పూర్, షోలాపూర్, డెత్లూర్, లాతూర్‌లలో పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ స్థానాల్లో కూటమి తరపున పోటీ చేసిన అభ్యర్థులైన.. కాంబ్లె సునీల్ ధ్యాన్ దేవ్(పుణే), ముంగంటివార్ సుధీర్ సచ్చిదానంద్ (బల్లార్ పూర్), దేశ్‌ముఖ్ సుభాష్ సురేశ్‌చంద్ర (షోలాపూర్), అంతపుర్కర్ జితేష్ రాయ్ సాహెబ్(డెత్లూర్), రమేష్ కాశీరామ్ కరద్ (లాతూర్) లు విజయం



GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024








తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
24 ఆదివారం నవంబర్ 2024

# క్రీడలు





# భారీ స్కోర్ దిశగా భారత్!

## యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ సెంచరీలు



ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియా పట్టు బిగించింది. 46 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ నిలకడగా ఆడుతూ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. భారత ఓపెనర్లు యశస్వి జైస్వాల్(193 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 90 బ్యాటింగ్), కేఎల్ రాహుల్(153 బంతుల్లో 4 ఫోర్లతో 62 బ్యాటింగ్) అసాధారణ బ్యాటింగ్‌తో చెలరేగారు.దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. 20 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత ఓపెనర్లు ఆసీస్ గడ్డపై 100 ప్లస్ రన్స్ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. భారత బ్యాటర్ల సాధికారిక బ్యాటింగ్‌తో ఆసీస్ బౌలర్లు తేలిపోయారు. పిచ్ కూడా మారడంతో ఆసీస్ బౌలర్లకు కష్టమైంది. ఓపికగా ఆడిన భారత ఓపెనర్లు ఎలాంటి తప్పిదం చేయకుండా పరుగులు రాబట్టారు. సమన్వయంతో బ్యాటింగ్ చేసి ఆసీస్ బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. ఈ ఓపెనింగ్ జోడీని విడదీసేందుకు ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ శతవిధాల ప్రయత్నించాడు. జట్టులో ఉన్న బౌలింగ్ ఆప్షన్స్ అన్నింటిని ఉపయోగించినా ఫలితం దక్కలేదు. చివరకు మార్నస్ లబుషేన్, ట్రావిస్ హెడ్‌తో కూడా బౌలింగ్ చేయించాడు. ప్రస్తుతం భారత్ ఆధిక్యం 218 పరుగులకు చేరింది. మూడో రోజు ఆటలో టీమిండియా రెండు సెషన్లు ఆడినా.. ఆసీస్ ముందు భారీ లక్ష్యం నమోదవుతోంది. అంతకుముందు 67/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 51.2 ఓవర్లలో 104 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ బ్యాటర్లు మిచెల్ స్టార్క్(112 బంతుల్లో 2 ఫోర్లతో 26), అలెక్స్ క్యారీ(31 బంతుల్లో 3 ఫోర్లతో 21) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రెండో రోజు వేసిన ఫస్ట్ ఓవర్‌లోనే బుమ్రా.. అలెక్స్ క్యారీని పెవిలియన్ చేర్చి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఆ కాసేపటికే నాథన్ లయన్‌ను హర్షిత్ రాణా క్యాచ్ ఔట్ చేశాడు. మరోవైపు జిడ్డు బ్యాటింగ్‌తో మిచెల్ స్టార్క్ భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచాడు. అతన్ని హర్షిత్ రాణా అద్భుత బంతితో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి ఆసీస్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.భారత బౌలర్లలో బుమ్రా(5/30) ఐదు వికెట్లు తీయగా.. అరంగేట్ర పేసర్ హర్షిత్ రాణా(3/48) మూడు వికెట్లు.. మహమ్మద్ సిరాజ్(2/20) రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 49.4 ఓవర్లలో 150 పరుగులకు కుప్పకూలింది. నితీష్ కుమార్ రెడ్డి(59 బంతుల్లో 6 ఫోర్లతు, సిక్స్‌తో 41), రిషభ్ పంత్(78 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 37), కేఎల్ రాహుల్(74 బంతుల్లో 3

ఫోర్లతో 26) ...

## జైస్వాల్ వరల్డ్ రికార్డ్!

పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటుతో తడబడినా, రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా సత్తాచాటుతోంది. రెండో రోజు ఆట ముగిసేసరికి టీమిండియా సెకండ్ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వీ జైస్వాల్ (90 బ్యాటింగ్‌బీ 193 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్సర్లు), కేఎల్ రాహుల్ (62 బ్యాటింగ్‌బీ 153 బంతుల్లో, 4 ఫోర్లు).. ఆసీస్ బౌలర్లను నిస్సహాయులుగా చేస్తూ స్కోరుబోర్డును నడిపించారు. ఆటలో రెండు సిక్సర్లు బాదిన యశస్వీ జైస్వాల్ అరుదైన ఘనత సాధించాడు. టెస్టు ఫార్మాట్‌లో ఓ క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా న్యూజిలాండ్ దిగ్గజ క్రికెటర్ బ్రెండన్ మెక్‌కలమ్ సరసన నిలిచాడు. 2014లో మెక్‌కలమ్ 33 సిక్సర్లు సాధించగా, ఈ ఏడాది అదే ఘనతను జైస్వాల్ అందుకున్నాడు. ఈ జాబితాలో మెక్‌కలమ్, జైస్వాల్ తర్వాతి స్థానాల్లో బెన్ స్టోక్స్ (26 సిక్సర్లు- 2022), ఆడమ్ గిల్‌క్రిస్ట్ (22 సిక్సర్లు- 2005), వీరేంద్ర సెహ్వాగ్ (22 సిక్సర్లు- 2008) ఉన్నారు. కాగా, ఓవర్‌నైట్ స్కోరు 67/7తో రెండో రోజు ఆటను ఆరంభించిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 51.2 ఓవర్లలో 104 పరుగులకే కుప్పకూలింది. జస్ప్రీత్ బుమ్రా (5/30) అయిదు వికెట్లతో విజృంభించాడు. హర్షిత్ రాణా (3/48) మూడు, మహ్మద్ సిరాజ్ (2/20) రెండు వికెట్లు పడగొట్టారు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో మిచెల్ స్టార్క్ (26బీ 112 బంతుల్లో, 2 ఫోర్లు) టాప్ స్కోరర్. స్టార్క్ మినహా అలెక్స్ కేరీ (21బీ 31 బంతుల్లో, 3 ఫోర్లు), ట్రావిస్ హెడ్ (11బీ 13 బంతుల్లో, 2 ఫోర్లు), మెక్‌స్వీని (10బీ 13 బంతుల్లో, 2 ఫోర్లు) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాకు 46 పరుగలు ఆధిక్యం లభించింది. హేజిల్‌వుడ్ (7 నాటౌట్‌బీ 31 బంతుల్లో, 1 ఫోర్)తో కలిసి స్టార్క్ 25 పరుగలు భాగస్వామ్యం నెలకొల్పాడు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో ఆఖరి వికెట్‌కు నమోదైన ఈ భాగస్వామ్యమే అత్యుత్తమం. అంతకుముంటు టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 49.4 ఓవర్లలో 150 పరుగులకు ఆలౌటైంది. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (41బీ 59 బంతుల్లో, 6 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. రిషభ్ పంత్ (37బీ 78 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్), కేఎల్ రాహుల్ (26బీ 74 బంతుల్లో, 3 ఫోర్లు) కీలక పరుగులు చేశారు. జోస్ హేజిల్‌వుడ్ నాలుగు వికెట్లు, మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్, మిచెల్ మార్ష్ తలో రెండు వికెట్లు తీశారు.



## విధ్వంసం సృష్టించిన తిలక్ వర్మ

దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ విధ్వంసం సృష్టించాడు. తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ మేఘాలయపై శతకంతో కదం తొక్కాడు. 67 బంతుల్లో ఏకంగా 151 పరుగులు బాదాడు. 14 ఫోర్లు, 10 సిక్సర్లతో ఊచకోతకు దిగాడు. టీ20ల్లో తిలక్‌కు వరుసగా ఇది మూడో సెంచరీ. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో చివరి రెండు మ్యాచ్‌ల్లోనూ తిలక్ శతకం సాధించిన సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికా మూడు, నాలుగో టీ20ల్లో వన్‌డౌన్‌లో వచ్చిన అతను అజేయంగా 107, 120 పరుగులు బాదాడు. కాగా, మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లోనూ తిలక్ మూడో స్థానంలోనే బ్యాటింగ్‌కు వచ్చాడు. కాగా, గత పది రోజుల్లో మూడు శతకాలు బాదిన తిలక్ వర్మ అరుదైన ఘనతలు సాధించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అత్యధిక స్కోరు సాధించిన క్రికెటర్‌గా హైదరాబాద్ కెప్టెన్‌గా తిలక్ చరిత్రకెక్కాడు.అంతకుముందు ఈ రికార్డు శ్రేయస్ అయ్యర్ పేరిట ఉండేది. శ్రేయస్ ముంబై తరపున 2019లో సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో 55 బంతుల్లో 147 పరుగులు చేశాడు. కాగా, మెన్స్ టీ20ల్లో 150 పరుగుల మార్క్ అందుకున్న తొలి భారత క్రికెటర్‌గానూ తిలక్ రికార్డులకెక్కాడు. అంతేగాక టీ20 ఫార్మాట్‌లో వరుసగా మూడు సెంచరీలు చేసిన తొలి ఇండియన్ ప్లేయర్‌గానూ చరిత్ర సృష్టించాడు. ఇక మేఘాలయతో జరిగిన మ్యాచ్ విషయానికొస్తే.. హైదరాబాద్ 180 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. కెప్టెన్ తిలక్ వర్మతో పాటు తన్మయ్ అగర్వాల్ (55బీ 23 బంతుల్లో, 4 ఫోర్లు, 5 సిక్సర్లు) కూడా చెలరేగడంతో.. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 248 పరుగులు చేసింది. మేఘాలయ బౌలర్లలో డిప్పు సిగ్మా రెండు వికెట్లు, ఆకాశ్ చౌదరి ఒక వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో మేఘాలయ 15.1 ఓవర్లలో 69 పరుగులకే ఆలౌటైంది. అర్పిత్ సుభాష్ (27) టాప్ స్కోరర్. అంకిత్‌రెడ్డి నాలుగు, త్యాగరాజన్ మూడు వికెట్లు తీశారు. ఈ టోర్నీలో మొత్తం 38 జట్లు అయిదు గ్రూప్‌లుగా పాల్గొంటున్నాయి. గ్రూప్-ఏలో హైదరాబాద్ ఉంది.

## పోరాట పటిమ హర్షిత్ విజయానికి మూలాధారం

హర్షిత్ రాణా, భారత క్రికెట్‌కు బహుళ-ఫార్మాట్ బౌలర్‌గా మారే సామర్థ్యం ఉన్న ప్రతిభావంతుడైన పేసర్. అతని కోచ్ నేగి, వేగం, ఫిట్‌నెస్ మెరుగుదలతో పాటు పోరాట పటిమ హర్షిత్ విజయానికి మూలాధారం అని చెప్పారు. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనే మెరుగుపడి జట్టుకు ముఖ్యమైన ఆస్తిగా మారగలడని అభిప్రాయపడ్డారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో తొలి టెస్ట్ లో అరంగ్రేటం చేసిన హర్షిత్ రాణా ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఐపీఎల్ నుంచి అనుహ్యంగా టీమిండియాకు ఎంపికైన హర్షిత్ రాణా ఎదుగుదల అందరికి ఆశ్చర్యం కలిగించిన అతని మాజీ కోచ్ ఎన్ఎస్ నేగికి మాత్రం ఎలాంటి ఆశ్చర్యాన్ని కలిగించలేదట. హర్షిత్ భారతదేశానికి బహుళ-ఫార్మాట్ బౌలర్‌గా మారగల సామర్థ్యం ఉన్నాడని నేగి ప్రారంభ దశల్లోనే గుర్తించారు. 2022లో గుజరాత్ టైటాన్స్‌తో నెట్ బౌలర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించిన హర్షిత్, 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అంతర్జాతీయ వేదికపై తన అరంగేట్రాన్ని పెర్త్ టెస్టులో మూడు వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. హర్షిత్ ప్రతిభావంతుడైన బౌలర్ అని, గత రెండు రంజీ ట్రోఫీ సీజన్లలో అతని అద్భుతమైన ప్రదర్శన అందుకు నిదర్శనమని నేగి తెలిపారు. హర్షిత్ కేవలం 10 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లోనే 43 వికెట్లను సాధించడంతో పాటు 42.63 సగటుతో రాణించాడు. ఇది అతనిలో ఉన్న ప్రతిభకు సూచికగా నిలిచింది. "2018లో హర్షిత్‌ను ఢిల్లీ %ఖ%19 జట్టులోకి ఎంపిక చేసినప్పటి నుంచి అతని ఆటను నిశితంగా పరిశీలించాను. వేగంతో పాటు ఫిట్‌నెస్ మెరుగుదల అతని ప్రగతికి ప్రధాన కారణం" అని నేగి అభిప్రాయపడ్డారు. హర్షిత్‌లో ఉన్న పోరాట పటిమ, అతనిలోని అభివృద్ధికి కీలకంగా మారిందని నేగి గుర్తించారు. బౌలింగ్‌లో మాత్రమే కాదు, బ్యాటింగ్‌లో కూడా మెరుగుపడి దిగువ ఆర్డర్‌లో 30-40 పరుగులు చేయగల సామర్థ్యం ఉన్న వ్యక్తిగా హర్షిత్‌ను అభివర్ణించారు. జస్ప్రీత్ బుమ్రా వంటి దిగ్గజ ఆటగాళ్ల నుండి ఎక్కువ నేర్చుకోవడం, తన బలాలను వినియోగించడం ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో విజయం సాధించవచ్చని నేగి హర్షిత్‌కు సలహా ఇచ్చారు. హర్షిత్ భారత జట్టుకు భవిష్యత్తులో అత్యుత్తమ బౌలర్‌గా మారుతాడనే నమ్మకాన్ని నేగి వ్యక్తం చేశారు. ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టడం, తన బౌలింగ్ వేగాన్ని పెంచుకోవడం, అలాగే క్రమంగా అభివృద్ధి చెందుతూ జట్టులో కీలక పాత్ర పోషించగల వ్యక్తిగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



## 20 ఏళ్ల తర్వాత తొలి సెంచరీ భాగస్వామ్యం

టీమిండియా ఓపెనర్లు కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ 229 బంతుల్లోనే తొలి వికెట్‌కు 100 పరుగుల మార్కును దాటారు. దీంతో వీరిద్దరు ఆరో భారత జోడీగా రికార్డ్ సృష్టించారు. శనివారం పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో జరుగుతోన్న మొదటి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ టెస్టు రెండో రోజులో టీమిండియా ఆటగాళ్లు అద్భుతంగా ఆకట్టుకున్నారు. అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్‌తోనూ తగ్గేదేలే అంటూ దూసుకపోతున్నారు. ఈ సందర్భంగా 2004 తర్వాత ఆస్ట్రేలియాలో భారత్ తొలి 100 పరుగుల టెస్ట్ ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నమోదు చేసింది. టీమిండియా ఓపెనర్లు కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ 229 బంతుల్లోనే ఈ ఘనత సాధించారు. డౌన్‌అండర్‌లో తొలి వికెట్‌కు 100 పరుగుల మార్కును దాటిన ఆరో భారత జోడీగా వీరు రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో యశస్వి జైస్వాల్ తన అర్ధ సెంచరీని సాధించాడు. ఇందులో 5 ఫోర్లు కొట్టాడు. ఆరంభం నుంచి క్రీజులో ఎంతో సౌకర్యవంతంగా కనిపించిన రాహుల్ 3 ఫోర్లు బాది 40 పరుగులు జోడించాడు.




# నటలనలో అర్ధశతాబ్దం పూర్తి చేసుకున్న మోహన్ బాబు

## తొలినాళ్లలో ఒక్కపూట భోజనం కరువే అని భావోద్వేగం



మంచు మోహన్‌బాబు నటనా ప్రయాణంలో 50వ వసంతంలోకి అడుగు పెట్టారు. 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పురస్కరించుకుని వచ్చే ఏడాది నవంబరు 22 వరకూ ప్రతినెలా ఓ వేడుకని నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. అందులో మోహన్‌బాబు మాట్లాడుతూ భావోద్వేగంగా మాట్లాడారు. 'నా తల్లిదండ్రులు ఆశీస్సులు, నటనలో నాకు జన్మనిచ్చిన దాసరి నారాయణరావుగారి దీవెనలు నాపై ఎప్పుడూ ఉంటాయి. సీనియర్ ఎన్టీఆర్, ఏయన్నార్, కృష్ణ, శోభన్‌బాబు ఎప్పుడూ నన్ను వారి సొంత తమ్ముడిలా భావించారు. అన్నిటికంటే ముఖ్యంగా అభిమానుల ప్రేమాభిమానాలే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయి. 1975 మార్చి వరకు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాను. భోజనం కూడా దొరక్క ఎన్నో రోజులు ఇబ్బందులు పడ్డాను. నేడు మీ అందరితో (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) కలిసి భోజనం చేయాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయమని విష్ణుని అడిగాను. 'మా' అధ్యక్షుడిగా విష్ణు ఎలా పనిచేస్తున్నారో ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నాను. 'మా' బిల్డింగ్ ఆలస్యం అవుతుందేమో కానీ విష్ణు చెప్పిన మాటను కచ్చితంగా నెరవేరుస్తాడు. దేశమే గర్వించదగ్గ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు' అన్నారు. కులం కూడు పెట్టదని పెద్దలు చెబుతారు. నా కులం వాళ్లే నా సినిమా చూడమంటే ఒక్కడు చూడడు. నాకు అందరూ సమానమే. కులమతాలతో సంబంధం లేదు. అన్ని కులాలు ఒక్కటే. అందరూ నన్ను ఆశీర్వదించాలి. ఎన్నో మంచి పనులు చేశాను. వాటిని వేదికలపై చెప్పడం నాకు నచ్చదు. చనిపోయిన నటుడి భార్యకు ఉద్యోగం ఇప్పించాను. వాళ్ల పిల్లల్ని చదివించాను. ఆ పిల్లలు కూడా హీరోలు అయ్యారని విని సంతోషించాను. ఎంతో మంది పిల్లల్ని నేను చదివించాను. ఇలాంటి మంచి పనులు ఎప్పుడూ చేస్తూనే ఉంటాను. నా సినిమాల్లోనూ ఎంతోమందికి అవకాశాలు కల్పించాను. ఎవరికైనా చదువు విషయంలో ఇబ్బందులు ఉంటే నా యూనివర్సిటీ ఉందని మర్చిపోకండి' అన్నారు. ఇక కన్నప్ప చిత్రం గురించి చెబుతూ ఇది విష్ణు కెరీర్‌లో మైలు రాయి కావాలని కోరుకుంటున్నా' అన్నారు.

# పుష్ప-2 నుంచి మరో సాంగ్ నేడు విడుదల

మరికొన్ని రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలు విడుదల చేయగా.. రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతున్నాయి. ఇదిలావుంటే మూవీ నుంచి ఐటం సాంగ్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. కిస్సిక్ అంటూ ఈ సాంగ్ రాబోతుండగా.. సుకుమార్, అల్లు అర్జున్ కాంబోలో వచ్చిన ఆ అంటే అమలాపురం, రింగ రింగా, ఊ అంటావా మావ సాంగ్‌లను మించి ఈ పాట ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఈ పాటకు సంబంధించిన ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. ఫుల్ సాంగ్‌ను నవంబర్ 24న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది.




## పుష్ప-2 టిక్కెట్ ఇస్తామంటున్న బ్లింక్ ఇట్

## గ్రాసరీలు కొంటే ఓచర్ ఉచితమని ప్రకటన

ప్రముఖ ఈ కామర్స్ సంస్థ బ్లింక్ ఇట్ తమ వినియోగదారులకు బంఫర్ ఆఫర్ ప్రకటించింది. తమ యాప్‌లో గ్రాసరీలు ఆర్డర్ చేసుకున్నవారికి అల్లు అర్జున్ నటిస్తున్న పుష్ప 2 టికెట్ ఫ్రీగా ఇవ్వబోతున్నట్లు ప్రకటించింది. పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ చిత్రం పుష్ప 2 డిసెంబర్ 5 ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. మరో 12 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానుండటంతో ఇప్పటి నుంచే టికెట్ల కోసం ఎగబడుతున్నారు అభిమానులు. ఓవర్సీస్ అడ్వాన్స్ బుకింగ్స్ ఇప్పటికే మొదలుకాగా.. ఇండియాలో ఎప్పుడు బుకింగ్స్ స్టార్ట్ అవుతాయా అని మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.అయితే దేశవ్యాప్తంగా పుష్ప 2 సినిమాకి ఉన్న క్రేజ్‌ని వాడుకోవాలి అనుకున్న ప్రముఖ ఈ కామర్స్ సంస్థ బ్లింక్ ఇట్ తమ వినియోగదారులకు బంఫర్ ఆఫర్ ప్రకటించింది. తమ యాప్‌లో కిరాణా సమాన్లు కొనుకున్నవారికి పుష్ప 2 టికెట్ వోచర్ ఇవ్వబోతున్నట్లు ప్రకటించింది. అయితే రూ.999 కంటే ఎక్కువ ఆర్డర్ చేస్తేనే ఈ ఆఫర్ వర్తిస్తుందని తెలిపింది. ఈ ఆఫర్ నవంబర్ 23 నుంచి నవంబర్ 29 వరకు ఉంటుందని ప్రకటించింది.


# రెహమాన్ బాటలోనే మోహిని డే విడాకులు

## రెహమాన్‌తో సంబంధంపై సర్వత్రా పుకార్లు

ఆస్కార్ అవార్డ్ గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు, ఏ.ఆర్ రెహమాన్ సైరా బాను దంపతులు విడాకులు తీసుకోబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే వీరిద్దరి విడాకులు ప్రకటించిన కాసేపటికే తన భర్త నుంచి విడిపోతున్నట్లు రెహమాన్ టీమ్‌లోని బాసిస్ట్ మోహిని డే వెల్లడించారు. గత కొన్నేళ్లుగా ఆమె రెహమన్ ట్రూప్‌లో కొనసాగుతున్నారు. అయితే రెహమాన్, మోహిని డే ఒకేరోజు విడాకులు ప్రకటించడంతో ఈ ఇద్దరి మధ్య సంబంధం ఉందని అందుకే విడాకులు తీసుకోబోతున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా ఈ రూమర్స్‌పై మోహిని తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించింది. నేను విడాకులు ప్రకటించిన అనంతరం నుంచి మీ ఇంటర్వ్యూ కావాలని నాకు చాలా ఫోన్ కాల్స్ వస్తున్నాయి. అయితే వీళ్లంతా ఎందుకు ఇంటర్వ్యూ చేద్దాం అనుకుంటున్నారో నాకు తెలుసు. ఈ చెత్తకు ప్రచారమివ్వాలన్న ఆసక్తి నాకు ఏమాత్రం లేదు. ఇలాంటి రూమర్స్‌పై మాట్లాడి నా విలువైన సమయాన్ని వృథా చేసుకోలేను. దయచేసి నా వ్యక్తిగత గోప్యతను గౌరవించండి అంటూ మోహిని డే చెప్పుకోచ్చింది. మరోవైపు ఇదే విషయంపై రెహమాన్ భార్య సైరా తరపు న్యాయవాది వందనా షా కూడా స్పందిస్తూ.. ఈ రూమార్స్‌లో ఎలాంటి నిజం లేదని క్లారిటీ ఇచ్చారు.



## నాగచైతన్య కొత్త సినిమా అనౌన్స్




స్టార్ హీరో అక్కినేని నాగచైతన్య కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు. సాయి ధరమ్ తేజ్‌కి విరుపాక్ష లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు కార్తీక్ వర్మ దర్శకత్వంలో చైతూ సినిమా చేయబోతున్నాడు. నాగ చైతన్య పుట్టినరోజు కానుకగా శనివారం ఈ ప్రాజెక్ట్‌ను ఆఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. ఎన్‌సీ24 అనే వర్కింగ్ టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో కథానాయికగా పూజా హెగ్డేను తీసుకోబోతున్నారని టాక్ నడుస్తుంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లపై బోగవల్లి ప్రసాద్‌తో పాటు సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మరోవైపు గతేడాది కస్టడీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చైతూ భారీ డిజాస్టర్‌ను అందుకున్నాడు. ఇక ప్రస్తుతం అతడి ఆశలన్ని తండేల్ చిత్రంపైనే ఉన్నాయి. కార్తికేయ 2 ఫేం చందూ మొండేటి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తుండగా.. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రాజకీయాల్లోనూ స్టార్ పవన్

## రానా షోలో నాని హాట్ కామెంట్స్

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై నటుడు నాని ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పవన్‌కు మద్దతుగా నిలిచిన హీరోల్లో నాని (ఔజీనితి) ఒకరు. ఆయనకు మద్దతుగా పోస్ట్ పెట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. తాజాగా పవన్ గురించి రానా దగ్గుబాటి షోలో మాట్లాడారు. పవన్ సినిమాల్లోనే కాదు రాజకీయాల్లోనూ పవర్ స్టారే (ఖన్గీ÷తిబితిఇజీ ÷ఔనీలిసబబిజీస) అని అన్నారు. 'సినిమాల్లో పవన్ కల్యాణ్ స్టార్‌గా ఎలా ఎదిగారో తెలిసిందే. అయితే రాజకీయాల్లోనూ ఆయన అదే స్థాయిలో ఎదిగారు. అక్కడ కూడా పవర్‌స్టార్ అని నిరూపించుకున్నారు. ఎంతోమందికి స్ఫూర్తినిచ్చారు' అని నాని అన్నారు. కామెంట్స్‌పై రానా స్పందిస్తూ.. పవన్ చాలా కష్టపడి ఈ స్థాయికి వచ్చారు. ఆయన నిజంగానే సూపర్‌స్టార్ అని రానా అన్నారు. రాజకీయాలు కూడా సినిమాల్లాగే ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నానితోపాటు ప్రియాంక అరుల్ మోహన్ కూడా పాల్గొన్నారు. రానా ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలిచ్చారు. ఈ షో తొలి ఎపిసోడ్‌ను గోవాలో జరుగుతోన్న 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ)లో ప్రత్యేకంగా ప్రదర్శించారు. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా 'ది రానా దగ్గుబాటి షో' పేరుతో ఓ టాక్ షో స్ట్రీమింగ్ కానుంది.



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written